ప్రజాశక్తి

గురువారం 1 జూన్ 2023 8 పేజీలు





ప్రకాశం బాపట్ల



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

రెజ్లర్లకు మద్దతుగా నిలుద్దాం

- మోడీ నిరంకుశాన్ని ప్రశ్నిద్దాం
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి డిమాండ్ల సాధన కోసం రెజ్లర్లు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచి.. మోడీ నిరంకుశాన్ని ప్రశ్నిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ బుధవారం జరిగింది. సమావేశానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షత వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ఆందోళన చేస్తున్న మహిళా మల్లయోధులపై మోడీ ప్రభుత్వం దాష్టీకానికి సాక్ష్యంగా నిలిచిన ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సామాజిక మాధ్యమాలలో విస్తతంగా వైరల్ అవుతున్నాయన్నారు. దేశానికి పతకాలు సాధించిన వినేశ్ ఫోగట్‌ను, రక్షణగా నిలిచిన ఆమె సోదరి సంగీతా ఫోగట్‌ను పోలీసులు బలవంతంగా బస్సులో ఎత్తి పడేసిన దృశ్యాలు నేడు కళ్ల ముందు దర్శనమిస్తున్నాయన్నారు. టోక్యో ఒలింపిక్ పతక విజేత బజరంగ్ పునియా, రియో ఒలింపిక్ పతక విజేత సాక్షి మాలిక్‌ను కూడా మోడీ ప్రభుత్వం నిర్బంధించిందన్నారు. ఒలింపిక్స్, ప్రపంచ ఛాంపియన్ షిప్స్, ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడలు ఇలా అనేక క్రీడా వేదికలపై దేశ పేరు ప్రఖ్యాతులను దశదిశలా ఇనుమడింపజేసిన మహిళా క్రీడాకారుల పట్ల మోడీ ఎటువంటి జాలి, దయ లేకుండా వ్యవహరించటాన్ని దుయ్యబట్టారు. నిత్యం మహిళలు భరతమాత ముద్దుబిడ్డలంటూ పొగడ్తలతో ముంచెత్తే పాలకులు రెజ్లర్లపై చూపించే గౌరవం ఇదేనా అని ప్రశ్నించారు. సాక్షాత్తూ ▶ 2లో







రక్తమోడిన రామాపురం

- పరాకాష్టకు చేరిన ఆధిపత్య పోరు
- పోలీస్ పికెటింగ్ కొనసాగుతుండగానే ఘర్షణ పడిన గ్రామస్తులు
- ఏడుగురికి గాయాలు
- సిఐ, ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లకూ తీవ్రగాయాలు

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని రామాపురం గ్రామంలో ఆధిపత్య పోరు పరాకాష్టకు చేరింది. పోలీస్ టికెటింగ్ కొనసాగుతుండగానే గ్రామంలో రెండు గ్రూపులు దాడులకు తెగబడ్డాయి. ఈ దాడులలో చీరాల రూరల్ సిఐ ఎ.మల్లికార్జునరావుకు, వేటపాలెం హెడ్ కానిస్టేబుల్ గంగాధర్‌కు, చీరాల టూటౌన్‌కి చెందిన మరో హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం సాయంత్రం గ్రామంలో ఒక్కసారిగా రావణకాష్టం రగిలింది. పోలీసులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.... వారం రోజుల క్రితం మండల పరిధిలోని రామాపురం, కటారిపాలెం గ్రామస్తుల మధ్య వివాదం తలెత్తింది ఈ వివాదాన్ని పరిష్కరించేందుకు రాష్ట్ర ఆప్కాస్ చైర్మన్ బి అనిల్ కుమార్, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్‌రావు, రెండు గ్రూపుల పెద్దలు నాలుగు జిల్లాల్లోని 103 తీర ప్రాంత గ్రామాల పెద్దలు కలిసి మూడు నెలల క్రితం రామాపురం గ్రామం నుండి బహిష్కరణకు గురైన 85 కుటుంబాలను గ్రామంలో కలిపి రాజీ చేశారు. ఈ పాటికే రెండు గ్రామాలలో బాపట్ల డిఎస్పీ టి వెంకటేసులు ఆధ్వర్యంలో చీరాల సబ్ డివిజనల్ పోలీస్ పరిధిలోని ఆరుగురు సిఐల పర్యవేక్షణలో ఏఆర్ స్పెషల్ ఫోర్స్ సివిల్ పోలీసులు కలిపి 350 మందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎందుకైనా మంచిదని రెండు గ్రామాల మధ్య రాజీ అనంతరం కూడా పోలీస్ పికెటింగ్ కొనసాగించారు. ఈ ▶ 2లో

నేడు సిఎంతో బాలినేని భేటీ

- అధిష్టానంలో తనకు ప్రాధాన్యతలపైనే చర్చ
- జిల్లాలో పార్టీ నాయకత్వమే కీలక ఎజెండా?



సిఎం జగన్‌తో బాలినేని (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డికి సిఎం జగన్ నుంచి పిలుపు వచ్చింది. బుధవారం సాయంత్రం సిఎం జగన్‌తో బాలినేని భేటీ అవుతున్నారు. ఈ అంశం పాలకపక్షంలో ఉత్కంఠ చర్చకు దారితీసింది. సిఎం జగన్ స్వయంగా బాలినేనిని ఆహ్వానించారు. ఇద్దరి మధ్య జరిగే చర్చలు ఏమిటన్నదీ ప్రస్తుతం వైసిపిలో చర్చగా మారింది. కొద్దిరోజులుగా బాలినేని పార్టీలోని పెద్దలపై ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. మీడియా సమావేశంలో ఆయన ఆవేదనకు గురయ్యారు. తనకు ప్రాధాన్యత లేకుండా కొందరు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. కావాలనే తనను ఇబ్బందిపెట్టడం, లేనిపోని ప్రచారాలు చేస్తున్నారంటూ వాపోయారు. ఆ తర్వాత ఆయన భవితవ్యంపైనా పలు రకాలుగా ఊహాగానాలు వచ్చాయి. సిఎం జగన్‌కు తప్ప ఎవరినీ తాను లెక్కచేయనంటూ ఆయన పలుసార్లు హెచ్చరికలు కూడా చేశారు. ఈ నేపథ్యంలో సిఎంతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇటీవలే బాలినేని కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేశాక సిఎం జగన్‌ను కూడా కలిశారు. కోఆర్డినేటర్ పదవిలో కొనసాగాలంటూ సిఎం జగన్ కోరారు. అందుకు బాలినేని అంగీకరించలేదు. నియోజకవర్గంపై ఎక్కువ దృష్టి సారించాల్సి ఉన్నందున కోఆర్డినేటర్‌గా ఉండలేనని స్పష్టం చేశారు. అయితే హఠాత్తుగా ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసి తన సమీప బంధువుగా ఉన్న వైవి.సుబ్బారెడ్డిపై పరోక్షంగా ఆరోపణలు చేశారు. తనపై రకరకాలుగా దుష్ప్రచారాలు చేస్తున్నారని, సొంత పార్టీలోని నేతలే ఇలా చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం వాళ్లు కూడా తన గురించి ఎప్పుడూ చెడుగా చెప్పలేదని కూడా వెల్లడించారు. ఈ ఆరోపణలపై ఎవరూ స్పందించలేదు. వైవీ కూడా మౌనంగానే ఉన్నారు. జరుగుతున్న పరిణామాలపై సిఎం జగన్ కూడా దృష్టిసారించారు. పార్టీలోని పెద్దలపై ఆరోపణలు చేశాక నాలుగు రోజుల పాటు జిల్లాకు దూరంగా ఉన్న బాలినేని పార్టీలోని తనకు సన్నిహితంగా ఉన్న నేతలతో సంప్రదింపులు చేశారు. ఇదే సమయంలో బాలినేనిపై పలు రకాలుగా ప్రచారాలు తెరపైకి వచ్చాయి. మళ్లీ ఆయన తేరుకుని నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. అధికారిక, అనధికారిక కార్యక్రమాల్లో చురుగ్గానే పాల్గొంటున్నారు. గోపాల్ నగర్‌లో గడప గడపకూ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నారు. పార్టీ క్యాడర్‌లో ఉన్న అయోమయం కూడా వీడింది. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు ఇక్కడ బాలినేని ఫొటోలతో వేశారు. జనసేన ప్రతిగా పోస్టర్లు వేయడంతో రెండు గ్రూపుల మధ్య గొడవ కూడా జరిగింది. తమ ఫ్లెక్సీలు చించేచి తమపై ఆరోపణలు చేస్తున్నారంటూ జనసేన నేతలపై బాలినేని విమర్శలు చేశారు. ఒంగోలు నియోజకవర్గంపై పూర్తిగా దృష్టి సారించారు. ఈ తరుణంలో బాలినేనికి సిఎం జగన్ నుంచి పిలుపువచ్చింది. బుధవారం నాడు సిఎంతో ▶ 2లో



డెయిరీలో పరిశీలిస్తున్న ఎండీ అహ్మద్‌బాబు

'పాలవెల్లువ'ను విస్తరింపజేయాలి

ఏపీ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఎండీ అహ్మద్ బాబు

8లో



భూమి పూజ చేస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

పోలీస్ క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన

▶ 8లో

పాడి రైతులకు ధీమా 'పశుబీమా'

నేటి నుంచి వైఎస్ఆర్ పశు బీమా పథకం అమలు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

విపత్తులు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వివిధ రకాల వ్యాధులు, విద్యుత్ ఘాతాలతో ఏటా వేలాది మూగ జీవాలు మత్యువాత పడుతున్నాయి. కుటుంబ పోషణకు వీటిపైనే ఆధారపడి జీవించేవారు జీవాలు మరణిస్తే తల్లడిల్లిపోతారు. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తూ పశువులు, జీవాలు, పందులు మరణిస్తే బాధితులకు ఆర్థిక ప్రయోజనం చేకూరేలా ప్రభుత్వం వైఎస్ఆర్ పశు బీమా పథకాన్ని రూపొందించింది. ఈ మేరకు పశు సంవర్ధకశాఖ ప్రతిపాదనలను రూపొందించింది. జూన్ 1 నుంచి ఈ పథకానికి శ్రీకారం చుట్టేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. పశువులు,మేకలు,గొర్రెలు, పందులకు బీమా వర్తింపజేయనున్నట్లు జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి డాక్టర్ మద్దు హనుమంతరావు తెలిపారు.

21 రోజులలో బీమా పరిహారం

లబ్ధిదారుల వాటా కింద తెల్ల రేషన్ కార్డు ఉన్న ఎస్‌సి,ఎస్‌టి రైతులు 20 శాతం. మిగిలిన వారు 50 శాతం ప్రీమియం చెల్లించాలి. పశువులకు మూడేళ్లపాటు, జీవాలకు, పందులకు మూడేళ్ల పాటు ఈ బీమా పథకం వర్తిస్తుంది. కాలయాపన లేకుండా పశువు మరణించిన 21 రోజుల లోపే లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి బీమా జమ అవుతుంది.

బీమా ఏలా చేయాలి..




వైఎస్ఆర్ పశు బీమా పథకం ద్వారా దేశవాళీ మరియు సంకరజాతికి చెందిన ఆడ, మగ పశువులకు రూ.30 వేలు, నాటు జాతికి చెందిన ఆడ, మగ పశువులకు రూ.15 వేలు, గొర్రెలు,మేకలు, పందులకు రూ.6 వేలకు ప్రభుత్వం రాయితీపై బీమా సౌకర్యం కల్పిస్తుంది. ప్రభుత్వ నిర్ణీత బీమా మొత్తం కన్నా ఎక్కువ మొత్తానికి బీమా చేయించుకోదలచితే ఆ పై మొత్తానికి పూర్తి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఆవులు,గేదెలలో గరిష్టంగా రూ.1.20లక్షలు, గొర్రెలు,మేకలు, పందులలో రూ.15 వేల వరకు బీమా సదుపాయం ఉంది. ఒకవేళ రైతు పశువును వేరే రైతుకు అమ్మివేసినా ఆ వివరాలు 7 రోజుల్లోగా తెలియజేస్తే పాలసీని కొత్త యజమానికి వర్తింపజేస్తారు. బీమా పరిహారానికి ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలి.

రైతు భరోసా కేంద్రాలలో నమోదు

పశు బీమా సదుపాయం కోసం రైతులు తమ సమీపంలోని పశు వైద్యశాలలు, రైతు భరోసా కేంద్రానికి వెళ్లి తమ పశువుల వివరాలను నమోదు చేసుకోవాలి. అనంరతం రైతు వాటా ప్రీమియాన్ని ఆన్ లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిలో ఓ రైతుకు గరిష్టంగా ఐదు పశువులకు, 50 జీవాలకు, పందులకు మాత్రమే బీమా పొందేందుకు అర్హత ఉంది. 2 నుంచి 10 సంవత్స రాల వయసులో ఒక్కసారైనా ఈనిన ఆవులకు, మగ పశువులకు, 3 నుంచి 12 సంవత్సరాల వయసులో ఒక్క సారైనా ఈనిన గేదెలకు, దున్నపోతులకు, 6 నెలల వయస్సు పైబడిన గొర్రెలు, మేకలు మరియు పందులకు బీమా పథకం వర్తిస్తుంది.

రైతు చెల్లించాల్సింది 20 శాతమే

వైఎస్ఆర్ పశు బీమా పథకం ద్వారా చెల్లించే మొత్తం ప్రీమియంలో తెల్ల రేషన్ కార్డు కలిగిన ఎస్‌సి, ఎస్‌టి రైతులకు ప్రీమియం 80 శాతాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. మిగతా 20 శాతం ప్రీమియాన్ని రైతులు చెల్లించాల్సి ఉంటుంది.



మాగుంటను సన్మానిస్తున్న డప్పు కళాకారులు

ఎంపీ మాగుంటకు సన్మానం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ముండ్లమూరు డప్పు, చర్మకళాకారులు బుధవారం ఘనంగా సన్మానించారు. ముండ్లమూరు మండలం పోలవరం గ్రామానికి చెందిన 12 మంది డప్పు, చర్మ కళాకారులకు ఎంపీ మాగుంట పింఛను మంజూరు చేయించారు. అందులో భాగంగా ఒంగోలులోని ఆయన కార్యాలయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలవరం వైసిపి నాయకులు కొర్రపాటి శ్రీనివాసరావు, పులి సంజీవ,వెంకటస్వామి, ఆంజనేయులు, ఓకియా తదితరులు పాల్గొన్నారు

రక్తమోడిన రామాపురం

(మొదటిపేజీ తరువాయి)

నేపథ్యంలోనే పోలీస్ పికెటింగ్‌ని దాటి మంగళవారం సున్నపు సుబ్బారావు రామాపురం గ్రామంలోని కోడూరి గోవిందుపై దాడి చేశాడు. చీరాల రూరల్ సిఐ ఎ.మల్లికార్జున్‌రావు కేసు నమోదు చేసి నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరుసటిరోజే రామాపురం గ్రామంలో బహిష్కరణకు గురైన 85 కుటుంబాలలో కొంతమంది ఆడవాళ్లకు స్థానికంగా ఉండే మహిళలకు తీవ్రస్థాయిలో ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న చీరాల రూరల్ సిఐ మల్లికార్జునరావు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని వివాదాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నం చేశారు. సిఐ మల్లికార్జునరావు సమక్షంలోనే రెండు గ్రూపులు రాళ్లు, కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో చీరాల రూరల్ సిఐ మల్లికార్జున్‌రావు, వేటపాలెం హెడ్ కానిస్టేబుల్ గంగాధర్, చీరాల టూటౌన్ హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన సిఐతో పాటు పోలీసులు పట్టణంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘర్షణలో గ్రామస్తులు ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు చిన్న పిల్లలకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. వీరందరూ చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు ఈ ఘర్షణ గురించి సమాచారం అందుకున్న బాపట్ల డిఎస్‌సి టి వెంకటేశులు, చీరాల డిఎస్పి ఎస్ ప్రసాదరావు తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని ఘర్షణను అదుపు చేస్తున్నారు.పోలీసులు రామాపురం గ్రామాన్ని చిన్న గ్రామంగా భావించి ఎక్కువ దష్టి పెట్టకపోవడం వల్ల కూడా ఈ దుస్థితి నెలకొని ఉందని ప్రజలు భావిస్తున్నారు.

రెజ్లర్లకు మద్దతుగా నిలుద్దాం

(మొదటిపేజీ తరువాయి)

అధికార పార్టీ ఎంపీపై విచారణ కోసం ఏర్పాటు చేసిన రెండు కమిటీలు నివేదికలు అందించినా వాటిని నేటి వరకూ బయటపెట్టలేదన్నారు. అదేమని ప్రశ్నిస్తే రెజ్లర్లపైనే మండి పడుతున్నారన్నారు. బిజెపితో 2015 నుండి సంబంధాలున్న అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కల్యాణ్ చౌబే కూడా రంగంలోకి దిగి రెజ్లర్లు దేశానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటూ విమర్శలు గుప్పించారన్నారు. మహిళా రెజ్లర్లకు పతకాలు వచ్చినప్పుడు వారిని పొగడ్తలతో ముంచెత్తిన ప్రధాని మోడీ ఇప్పుడు మౌనముద్రలోకి జారుకోవటం అవకాశవాదం కాదా.? అని ప్రశ్నించారు. ఇలాంటి నాయకులు మహిళా లోకానికి ఎలాంటి సందేశం ఇస్తున్నారో గమనించాల్సిన అవసరం, వారికి మద్దతుగా నిలవాల్సిన బాధ్యత సమాజంలో అందరిపై ఉందని తెలియజేశారు. . సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వై.సిద్దయ్య, జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శి సభ్యులు జివి కొండారెడ్డి, షేక్ మాబు, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎం.రమేష్, వెల్లంపల్లి ఆంజనేయులు, డి.సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నేడు సిఎంతో బాలినేని భేటీ

(మొదటిపేజీ తరువాయి)

భేటీ కానున్నారు. ఇక్కడ ఏఏ అంశాలపై చర్చ సాగుతుందనే దానిపైనే ఇపుడు పార్టీలో ఉత్కంఠ నెలకొంది. తనకు ప్రాధాన్యత లేకుండా చేస్తున్న ముఖ్యనేతలపై సిఎంకు ఫిర్యాదు చేస్తారా? అనేదీ చూడాలి. జిల్లా నాయకత్వంపైనా చర్చ సాగుతుందని భావిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పార్టీ స్థితిగతులు, టిక్కెట్ల వ్యవహారం వంటివి వీరిద్దరి మధ్య చర్చ సాగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇప్పటి వరకూ అందరూ బాలినేనిపైనే ఆధారపడ్డారు. ఇటీవలే ఆయనపైనే ఫిర్యాదులు చేస్తున్నట్లు స్వయంగా ఆయనే వెల్లడించారు. వీటిపైనా బాలినేని సిఎం జగన్‌తో చర్చించే అవకాశం ఉంది. తన ఆవేదనకు కారణాలను, కారకులను సిఎం జగన్ వద్ద బాలినేని పూర్తిస్థాయిలోనే ప్రస్తావించనున్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ఫ్యామిలీ కోర్టు మరియు 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

I.A.1660/22
I.A.1661/22
I.A.1662/22
A.S.49/22

చిల్లర దేవసేన .....అప్పీలెంటు

మరియు

1. చిల్లర సుబ్బలక్ష్మి (డైడ్)
2. తల్లాప్రగడ రామతారకం, తండ్రి శ్రీరామమూర్తి.
3. తుల్లాప్రగడ విజయమాధవి తండ్రి రామ తారకం,
4. తల్లాప్రగడ శ్రీరామ్ కుమార్ తండ్రి రామ తారకం డోర్‌నెంబర్:35-4-75 సీతారాంపురం,హిల్‌కాలనీ, ఒంగోలు .... రెస్పాండెంట్లు

పై అప్పిలులో ఒకటో రెస్పాండెంటు చనిపోయినందున 2 నుంచి 4,రెస్పాండెంట్లను పై అప్పిలలో పార్టీలుగా చేర్చమని పై తెలిపిన I.A.1660/22,I.A.1661/22,I.A.1662/22లలో మీకు కోర్టు ద్వారా పంపిన నూ తీసుకొనక కాల యాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీ నోటీస్ నిమిత్తం తేదీ 26.6.2023వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు కావున మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల ఆ రోజున ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకునేది లేనియెడల పై పిటిషన్లు మీ పరోక్షమున తీర్మానించబడును

ఇట్లు
జి.చంద్రశేఖర్
అప్పిలేంటు తరపు న్యాయవాది
ఒంగోలు

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : BAPATLA.

I.P. No.7/2023

Between:
Dasari Gangadhara Rao ...Petitioner
And
Sadaraboina Edukondalu and 62 others ....Respondents..
To:
(R-1) Sadaraboina Edukondalu, S/o. Venkatappaiah,
(R-2) Yamparala Venkateswarlu, S/o. Varadaiah,
(R-3) Kagga Narasimha Rao, S/o. Narasimha Rao,
(R-4) Kagga Sivaiah, S/o. Narasimha Rao,
(R-5) Dumpala Antharvedi, S/o.Veeraiah,
(R-6) Yallamkotti Srinivasa Rao
(R-7) Kolli Venkateswarlu,S/o. Subbaiah,
(R-8) Yallamkotti Venkateswara Rao, S/o. Srinivasa Rao,
(R-9) Nalluri Srinivasa Rao, S/o.Yallamanda,
(R-10) Katari Sankar, S/o. Ramanaiah,
(R-11) Gandikota Nagaraju, S/o. Venkateswara Rao,
(R-12) Nanganam Vasubabu, S/o. Raghavulu,
(R-13) Kagga Srinivasa Rao, S/o. Subbarao,
(R-14) Kancharla Subbarao, S/o. Yarra Ankaiah,
(R-15) Mallela Elisha Rao, S/o. Janardhana Rao,
(R-16) Dasari Immaniel, S/o. China Saheb,
(R-17) Kagga Srimannarayana, S/o. Subbarao,
(R-18) Kagga Prasad, S/o. Srimannarayana,
(R-19) Dumpala Ravi Kumar, S/o. Antharvedi,
(R-20) Chinthamaneni Srinivasa Rao, S/o. Narasimha Rao,
(R-21) Perli Kantharao, S/o. Lakshmaiah,
(R-22) Kancharla Vandanam, S/o. Nageswara Rao,
(R-23) Dasari Vijaya Raju, S/o. Yelliyya,
(R-24) Chinthamaneni Rama Chandraiah, S/o. Nageswara Rao,
(R-25) Nalluri Brahmaiah, S/o. Kondalu,
(R-26) Gummadi Raja Mohan, S/o. Chinna Yesu,
(R-27) Srirama Srinivasa Rao @ Pamulu, S/o. Ankadasu,
(R-28) Gummadi Rama Kumar,S/o. Andriah,
(R-29) Karra Booth, S/o. Veera Swamy,
(R-30) Baddela Venkateswarlu, S/o. Seethambaram,
(R-31) Gummadi Samuel @ Chinnodu, S/o. Subba Rao,
(R-32) Srirama Venkata Ramana @ Keechaiah,
(R-33) Srirama Satyanarayana, S/o. Rangaiah,
(R-34) Gummadi Rathaiah, S/o. Balaiah,
(R-35) Gummadi Premanandam @ Chinnodu, S/o. Raghupathi,
(R-36) Amruthaluri Venkaiah, S/o. Lakshmaiah,
(R-37) Kanchala @ Chowdary Mohan, S/o. Munesh,
(R-38) Kancharla Annamma, W/o. Chowdary,
(R-39) Jasthi Venkateswara Rao, S/o. Satyanarayana,
(R-40) Perli George, S/o. Ramaiah,
(R-41) Yamparala Srinivasa Rao, S/o. Nagendraiah,
(R-42) Kagga Srinivasa Rao, S/o. Venkata Narayana,
(R-43) Sadaraboina Nagaraju, S/o. Narasimha Rao,
(R-44) Doppalapudi Venkateswarlu @ Peddodu, S/o. Surya Narayana,
(R-45) Garikapati Nageswara Rao, S/o. Venkata Ramaiah,
(R-46) Chinthamaneni Sailaja, W/o. Seshaiah,
(R-47) Chinthamaneni Venkaiah Chowdary, S/o. Subbaiah,
(R-48) Kandepu Raghavaiah, S/o. Venkatappaiah,
(R-49) Kandepu Sarath Chandra, S/o. Raghavaiah,
(R-50) Kandepu Vijaya Lakshmi, W/o. Raghavaiah,
(R-51) Garikapati Nageswara Rao, S/o. Kotaiah,
(R-52) Garikapati Vijayalakhmi, W/o. Nageswara Rao,
(R-53) Chinthamaneni Surya Narayana, S/o. Basavaiah,
(R-54) Chinthamaneni Seetha Mahalakshmi, W/o. Veeraiah,
(R-55) Kandepu Divyasri, W/o. Sarath Chandra,
(R-56) Koti Rathaiah, S/o. Veeraiah,
(R-58) Tadepalli Bhulakshmi, W/o. Sambaiah,
(R-59) Kagga Veera Brahmam, S/o. Samudralu,
(R-60) Mudraboina Ramaiah, S/o. Narayana,
(R-61) Ghanta Radhika, W/o. Ankammarao,
(R-62) Akula Sivaiah, S/o. Nageswara Rao,
R1to R56 and R58 to R62 are resident of Gudipudi Village,Bapatla Mandal,Bapatla District.

పై నెంబరు పిటీషన్ లో పిటిషనర్ అయిన దాసరి గంగాధర్ రావు, తండ్రి, కృష్ణమూర్తి గారు రెస్పోండెంట్స్ అందరి దగ్గర అప్పులు తీసుకుని యున్నారు. ఆ అప్పులు తీర్చలేక పై కోర్టు లో డేటార్ ఐ.పి (అనగా దివాళా పిటీషన్) దాఖలు చేసుకుని ఉన్నారు. ఇంకా ఎవరైనా దాసరి గంగాధర్ రావు కు అప్పులు ఇచ్చియున్న యెడల శ్రీ కోర్టు వారి ఎదుట ది.16-06-2023 న ఉదయం 10:30 ని.లకు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీయొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో పిటీషన్ కోరిన విధముగా శ్రీ కోర్టు వారు తీర్మానం చేసేదరు.

వాయిదా తేది.16-06-2023.

ఇట్లు
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)
S.రవీంద్రబాబు,
న్యాయవాది,
బాపట్ల-522101.

సప్లిమెంటరీ పరీక్షలకు సన్నద్ధం

- ప్రత్యేక తరగతులు
- ప్రభుత్వ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్లతో బోధన
- విద్యార్థులు విద్యా సంవత్సరం కోల్పోకుండా చర్యలు



ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థులపట్ల రాష్ట్ర ప్రభుత్వం దష్టి సారించింది. వారికి సబ్జెక్టు టీచర్లతో ప్రత్యేక తరగతుల నిర్వహణకు చర్యలు చేపట్టింది. ఫెయిల్ అయిన విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణులై తమ తోటి విద్యార్థులతో పాటుగా ఇంటర్మీడియట్, డిప్లమో, ఐటిఐ వంటి కోర్సుల్లో చేరేలా కార్యాచరణ రూపొందించింది. అందుకోసం ప్రభుత్వ, జిల్లా పరిషత్, మున్సిపల్ తదితర ప్రభుత్వ అధీనంలో నిర్వహిస్తున్న స్కూళ్లలో రెమెడియల్ తరగతులు నిర్వహిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా 8,016 మంది విద్యార్థులు పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించలేకపోయారు. వారికి సప్లిమెంటరీ పరీక్షలను జూన్ 2 నుంచి 10 వరకూ నిర్వహించనున్నట్లు విద్యాశాఖ ప్రకటించింది. అందుకోసం 44 పరీక్షా కేంద్రాలను కేటాయించింది. విద్యాసంవత్సరం వథా కాకుండా, ఆయా సబ్జెక్టుల్లో ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక తరగతుల నిర్వహణకు కార్యాచరణ రూపొందించింది.

సప్లిమెంటరీ పరీక్షలు రాసే విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రతి రోజు సబ్జెక్టులు, పీరియడ్ల వారీగా కాల నిర్ణయ పట్టిక తయారు చేశారు. సబ్జెక్టుల వారీగా ఫెయిలైన విద్యార్థుల జాబితా తయారు చేసి, వారిని చైతన్యపరిచి అందరూ తరగతులకు తప్పనిసరిగా హాజరయ్యేలా చూస్తున్నారు. గణితం, సైన్సు వంటి ముఖ్యమైన సబ్జెక్టుల పట్ల మరింత శ్రద్ధ పెడుతున్నారు. ప్రతి రోజూ పరీక్షలు నిర్వహించడంతో పాటు, గత పబ్లిక్ పరీక్షల ప్రశ్న పత్రాల్లోని ముఖ్యమైన ప్రశ్నలను విద్యార్థులకు తెలియజేసి వారితో ప్రాక్టీస్ చేయిస్తున్నారు. రోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ ప్రత్యేక రెమెడియల్ తరగతులు నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సందేహాలను సంబంధిత సబ్జెక్టు టీచర్లు నివత్తి చేస్తున్నారు.

ఉత్తీర్ణతే లక్ష్యంగా

తులసి మల్లికార్జున నాయక్, ఎంఈవో, త్రిపురాంతకం



పదో తరగతిలో ఫెయిలైన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు మంచి అవకాశం. విద్యార్థులు కూడా ఆసక్తితో చదువు తున్నారు. తాము కూడా తోటి విద్యార్థుల మాదిరి టెన్త్‌లో ఉత్తీర్ణత సాధించాలనే లక్ష్యంతో చదువుతున్నారు. రోజుకు రెండు సబ్జెక్టుల్లో విద్యార్థుల సందేహాలను నివత్తి చేయడంతో పాటు క్రమశిక్షణతో వారిని చదివిస్తున్నాం.

విద్యా సంవత్సరం కోల్పోకుండా

సామ్యూల్ జాన్, ప్రధానోపాధ్యాయుడు, యర్రగొండపాలెం



విద్యార్థి ఏ సబ్జెక్టులో ఫెయిలైతే ఆ సబ్జెక్టు ఉపాధ్యాయులతో శిక్షణ ఇప్పించడంతో పాటు రోజువారీ పరీక్షలు నిర్వహిస్తున్నాం. విద్యార్థులు ఎంతో విలువైన విద్యా సంవత్సరం కోల్పోకుండా చేయడానికి ప్రభుత్వం ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తుంది. ఇది ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు ఎంతో ప్రయోజనం. విద్యా ర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు.

మరమ్మతులకు నోచని కాలువలు

- గుర్రపుడెక్కతో నిండిన వాగులు
- ముందుకు కదలని నీరు
- వర్షాలకు మునుగుతున్న పంటలు
- నష్టపోతున్న రైతులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

రైతులు ఖరీఫ్ పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. వేసవిలోనే పంటపొలాలకు సంబంధించిన మురుగు కాలువలు, వాగుల మరమ్మతులను చేపట్టాల్సిఉంది. ప్రతి ఏటా రైతులు కాలువలు, మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు. అయినప్పటికీ కాలువల మరమ్మతుల గురించి ముందస్తు చర్యలు శూన్యంగా ఉంటున్నాయి. దీంతో పంటల సాగు అనంతరం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీరు దిగువకు వెళ్ళే వీలు లేక పంట పొలాలు మునిగిపోతున్నాయి. మురుగు నీటి కాలువలు, వాగుల్లో గుర్రపుడెక్క, జమ్ము పెరిగింది. దీంతో నీటి ప్రవాహం సాఫీగా సాగే పరిస్థితి లేదు. భారీ వర్షాలు కురిస్తే వాగులు, మురుగునీటి కాలువలు పొంగి పంట పొలాలు మునిగిపోయే పరిస్థితి ఉంది. చాలా కాలంగా పూర్తి స్థాయిలో డ్రయిన్లకు మరమ్మతులు చేపట్టలేదు. వేసవిలో మురుగు కాలువలు, వాగుల మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. అందుకోసం రాష్ట ప్రభుత్వం నిధులు విడుదల చేయాల్సి ఉంది. గతేడాది రూ 13.71 కోట్ల నిధులు కేటాయించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే సకాలంలో టెండర్లు పిలిచి పనులు చేపట్టాల్సి ఉంది. అందులో జాప్యం చోటు చేసుకుంది. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రెండేళ్ల పాటు పలు పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదు. అరకొరగానే బిల్లులు ఇచ్చారు. ఈ నేపథ్యంలో గతేడాది మురుగు కాలువల మరమ్మతులకు అధికారులు టెండర్లు పిలిచారు. కొన్ని షరతులు పెట్టారు. పనులు అయ్యాక బిల్లులు వచ్చేంత వరకూ ఆగాలని కోర్టుకు వెళ్ళడం లాంటి పనులు చేయకూడదని షరతు పెట్టారు.



గురపు డెక్కతో నిండిపోయిన పర్చూరు-కారంచేడు వాగు

దీంతో గతంలో చేసిన పనులకే బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్లు మళ్లీ పనులు చేసేందుకు ఆసక్తి చూపలేదు. చీరాల డ్రెయినేజీ డివిజన్ పరిధిలో 28 పనులను రూ 2.59 కోట్లు, రేపల్లే డ్రెయినేజీ డివిజన్‌లో 65 పనులను రూ.6.12 కోట్ల అంచనాలతో టెండర్లు పిలిచారు. బిల్లులు మంజూరు కావు అన్న సందేహంతో కాంట్రాక్టర్లు టెండర్లు వేసేందుకు ముందుకు రాలేదు. దీంతో రూ.5 లక్షల లోపు పనులను ఆయుకట్టుదారులతో చేయించేందుకు అధికారులు సన్నద్ధమయ్యారు. బిల్లులు మంజూం ˇవుతాయన్న భరోసా వచ్చాక కొందరు కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు ముందుకొచ్చారు. రైతులు వ్యవసాయ పనులను ప్రారంభించాక వీలున్న చోటల్లా మురుగు కాలువల మరమ్మతులు చేపట్టారు. గతేడాది 30 పనులకు టెండర్లు పిలువగా డిసెంబరు వరకూ 25 పనులు చేశారు. ఈ క్రమంలో పలు దఫాలుగా కురిసిన వర్షాలకు మురుగునీరు దిగువకు వెళ్లే వీలులేక రైతులు నష్టపోయారు. ఈ నేపథ్యంలో ఖరీఫ్ పంటసాగు ప్రారంభం కాక ముందే మురుగు కాలువలకు మరమ్మతులు జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.



మరమ్మతులకు నోచుకోని పర్చూరు వాగు

రూ.6 కోట్లతో 52 పనులకు టెండర్లు

ఉమ్మడి ప్రకాశం,గుంటూరు జిల్లాల పరిధిలో రూ.6 కోట్ల అంచనాలతో 52 పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచినట్లు జిల్లా మురుగునీటి పారుదల శాఖ ఇఇ మురళికృష్ణ తెలిపారు. వారం రోజుల్లో టెండర్లు ఖరారు చేసి త్వరితంగా పనులు చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. రొంపేరు వాగు, వేటపాలెం, ఈపురుపాలెం స్ట్రయిట్ కట్ పనులు, పలు మేజర్, మీడియం డ్రైన్ల మరమ్మతులు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. రైతులు పంటల సాగుకు ముందే అన్ని మురుగు కాలువల మరమ్మతుల పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామన్నారు.

బైకును ఢీకొన్న కారు వ్యక్తికి తీవ్రగాయాలు

భట్టిప్రోలు : బైకును ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని కొనేటిపురం సమీపంలో బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో అద్దేపల్లికి చెందిన పసుపులేటి నరసింహారావు అనే బేల్దారి మేస్త్రీకి గాయాలయ్యాయి. నరసింహారావు రోజులాగే పనులు ముగించుకొని బైకుపై ఇంటికి వస్తున్నాడు. కొనేటిపురం సెంటర్ వద్దకు రాగానే నగరం మండలం ఏలేటిపాలెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ భట్టిప్రోలు వైపు నుండి ఇసుక లోడుతో వెళ్తూ బైకును ఢీకొంది. దీంతో నరసింహారావుకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడికి 108 వాహంలో ంపల్లె ప్రభుత్వ వైద్య శాలకు తరలించారు.పరిస్థితి విషయంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు.పోలీస్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మెరైన్ పోలీసులు కాపాడిన బాలికలు వీరే...

బాలికల ప్రాణాలను కాపాడిన మెరైన్ పోలీసులు

ప్రజాశక్తి- బాపట్ల రూరల్

కుటుంబ సభ్యులతో కలిసి సముద్ర స్నానం చేస్తున్న సమయంలో ఇద్దరు బాలికలు అలల తాడికి తాళలేక నీట మునిగారు. ఈ విషయాన్ని గమనించిన సూర్యలంక మెరైన్ సిబ్బంది, పోలీస్ అవుట్ పోస్ట్ సిబ్బంది, గజ ఈతగాళ్లు బాలికలను కాపాడారు. అందిన సమాచారం మేరకు .... పొన్నూరు పట్టణానికి చెందిన కుంచల క్రాంతి, మైసుద్దపల్లి మాలతీ సముద్రంలో స్నానం చేస్తూ అలల తాడికి తాళలేక నీటి మునిగారు. గమనించిన మెరైన్ సిబ్బంది, పోలీస్ అవుట్ పోస్ట్ సిబ్బంది, గజ ఈతగాళ్లు సకాలంలో స్పందించి వారిని కాపాడారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ సూర్యలంక తీరానికి వచ్చే యాత్రికులు సముద్రంలో స్నానం ఆచరించేటప్పుడు ఎక్కువ లోతు వెళ్ళరాదని హెచ్చరించారు. రాబోయే పౌర్ణమి రోజుల్లో తీవ్రత ఎక్కువగా ఉంటుందని కావున సాధ్యమైనంత వరకు ఒడ్డునే స్నానమాచరించాలని తెలిపారు.



మజ్జిగ పంపిణీ చేస్తున్న సినీహీరో కృష్ణ అభిమానులు

సినీ హీరో కృష్ణకు ఘన నివాళి

ప్రజాశక్తి - చీరాల

ప్రయోగాత్మక చిత్రాల ద్వారా తెలుగు చిత్రాలకు జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు విశేషంగా కషిచేసిన గొప్ప వ్యక్తి సినీహీరో సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ అని పలువురు అభిమానులు కొనియాడారు. కృష్ణ జయంతి సందర్భంగా వద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం గడియార స్తంభం సెంటర్లో కష్ణ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు. శాంతి థియేట వద్ద కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కృష్ణ అభిమాన సంఘం అధ్యక్షుడు షేక్ అబ్దుల్ సలామ్, అభిమానులు మర్లపాటి రమేష్, పొట్టి కళ్యాణ్, బొనిగల యొహాన్,చుక్కా కష్ణ, కావూరి మోహన్, శ్రీధర్, సూరిబాబు పాల్గొన్నారు.



కలనేత నాటకంలోని ఓ సన్నివేశం

ముగిసిన నాటకోత్సవాలు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

మండల పరిధిలోని పల్లెకోన గ్రామంలో ఎన్‌టిఆర్ కళాప్రాంగణం లో గత నాలుగు రోజులుగా నిర్వమిస్తున్న పరుచూరి రఘుబాబు స్మారక 31వ అఖిల భారత నాటక పోటీలు బుధవారంతో ముగిశాయి. చివరి రోజున విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారు 'కలనేత' నాటకాన్ని ప్రదర్శించారు. పంటలు పండించటానికి ప్రకతి సహకరించక పోయినా, పండిన పంటకు గిట్టుబాటు ధర లేకపోయినా ఎరువులు, పురుగు మందులు ధరలు పెరిగినా అన్ని బాధలు భరించి దేశానికి అన్నం పెట్టేవాడే రైతన్న. మిల్లు వస్త్రాలు పెరిగిపోయి వాటితో పోటీ పడలేక నేచిన చీరకు గిట్టుబాటు ధర లేక చీరలు నేచి మానాలను కాపాడుతున్నాడు నేతన్న. దురదష్టం ఏమిటంటే ఈ రెండు వత్తులు చేస్తున్న వారే నేడు దేశంలో ఆత్మహత్యలకు గురవుతున్నారు. వారి జీవితాలు బాగుపడలన్నా, ఆత్మహత్యలు అపాలన్న ఎవరెవరు వాళ్ళను ఎలా ఆదుకోవాలో-వాళ్లలో ఎలా ఆత్మస్తైర్యం నింపాలో సూచించేదే ఈ కలనేత నాటకం. రైతే దేశానికి వెన్నుముక-రైతే రాజు అని ప్లెక్సీలలో వేయటం కాదు.ఎవరెవరు ఎలా అదుకోవలో మార్గం చూపించేదే ఆకెళ్ల రచించిన ఈ నాటకం. బిఎం. రెడ్డి దర్శకత్వంలో ప్రదర్శించబడిన ఈ కలనేత ప్రేక్షకులను అలరింపు జేసింది. నాటక ప్రదర్శన అనంతరం ప్రోత్సహక బహుమతులను రచన,నటుడు పరుచూరి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు.

సిబ్బంది సంక్షేమానికి ప్రాధాన్యత

బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ తెలిపారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ సిబ్బంది శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి పోలీస్ గ్రీవెన్స్ డే బుధవారం నిర్వహించారు. జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమానికి పెద్దపీత వేస్తు సిబ్బంది వత్తిపరమైన, ఆరోగ్యపరమైన మరియు వ్యక్తిగతమైన పలు సమస్యలను పరిష్కరించటానికి ఈ గ్రీవెన్స్-డే ను నిర్వహించారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లు మరియు ఇతర విభాగాలలో విధులు నిర్వహిస్తూ శాఖాపరమైన, వ్యక్తిగత సమస్యలున్న పోలీస్ సిబ్బంది గ్రీవెన్స్ పాల్గొని తమ సమస్యలను ఎస్‌పి దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా పోలీస్ సిబ్బంది సమస్యలను తెలుసుకొని వాటిని సత్వరమే పరిష్కరించడానికి ప్రతి నెలలో ఒక రోజు గ్రీవెన్స్-డే నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ. శ్రీనివాస్, డిపిఒ ఎ సెక్షన్ సూపరింటెండెంట్ షేక్ కరిముల్లా కాలిషావలి, డిపిఒ సిబ్బంది పాల్గొన్నారు.

రోజు మార్చి రోజు తాగునీటి సరఫరా : డిఇ

ప్రజాశక్తి- బాపట్ల

బాపట్ల పట్టణ ప్రజలకు గురువారం నుంచి రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేయనున్నట్లు మున్సిపల్ డిఇ శ్రీనివాసులు బుధవారం తెలిపారు. పురపాలక మంచినీటి చెరువులో నీరు తక్కువుగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కాలువల ద్వారా ప్రస్తుతం నీటి సరఫరా జరగడం లేదన్నారు. త్వరలో కాలువలకు నీరు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో చెరువును నీటితో నింపేందుకు ప్రత్యేక మోటర్లు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించి పట్టణ ప్రజలు మున్సిపల్ అధికారులకు సహకరించాలని డిఇ కోరారు.

కలెక్టరేట్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమోహన్

ప్రజాశక్తి - కర్లపాలెం

ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 5న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి.కష్ణమోహన్ తెలిపారు. ధర్నాలో కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మండల పరిధిలోని కొత్త నందాయపాలెం ,పాత నందాయపాలెం గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను బుధవారం పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కృష్ణమోహన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి భారీగా నిధులు తగ్గించడం వల్ల ఉపాధి కూలీలు పనిచేసే చోట కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. ఉపాధి కూలీలు ఫోటో యాప్ ద్వారా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు .కనీసం పనిచేసే చోట టెంటు సౌకర్యం , మంచినీళ్ల, మజ్జిగ, ఒఆర్‌ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్టు మరియు ఇతర సౌకర్యాలు లేకపోవడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జగం శామ్యూల్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **కొల్లూరు :** మండల పరిధిలోని అనంతర వరం, క్రాప గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం



కర్లపాలెంలో కూలీలతో మాట్లాడుతున్న కృష్ణ మోహన్

జిల్లా సహాయ కార్యదర్శి బొనిగల సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఫొటో విధానాన్ని ఎత్తివేయాలన్నారు. ప్రతి కూలీకి రెండు వందల పనిదినాలు కల్పించాలన్నారు. రోజు వారీ కూలి రూ.600 ఇవ్వాలన్నారు. పని ప్రదేశంలో కూలీలకు కనీస వసతులు కల్పించాలన్నారు. వేసవి అలెవెన్స్ ఇవ్వాలన్నారు. ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 5న కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాలో కూలీలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు. **అద్దంకి :** ఉపాధి పథకం కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 5న కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు తెలిపారు. ధర్నాలో



అద్దంకిలో కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు, కూలీలు

కూలీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. మండల పరిధిలోని చెరువు కొమ్ముపాలెంలో నిర్వహిస్తున్న ఉపాధి పనులు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి నిధులు తగ్గిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. రెండు పూటల మస్టర్ విధానాన్ని తీసుకొచ్చి కూలీలను ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలిపారు. దీంతో కూలీలకు ఉపాధి పనులకు దూరం అయ్యే పరిస్థితి ఉందన్నారు. ప్రతి కూలీకి రెండు వందల పనిదినాలు కల్పించాలన్నారు. రోజువారీ కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మర్ అలవెన్స్ పునర్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యులు కె. నాగూరు, యేసు మణెమ్మ, మేట్లు హనుమయ్య, భాస్కరరావు, ఉపాది కూలీలు పాల్గొన్నారు.

పంచాయతీ వార్డు మెంబర్ రాజీనామా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు గ్రామ పంచాయతీ పరిధిలోని 5వ వార్డు సభ్యురాలు దాసరి లక్ష్మి తన పదవికి బుధవారం రాజీనామా చేశారు. రాజీనామా లేఖను పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాస రావుకు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ పంచాయతీ పాలకవర్గం ఏర్పడిన నాటి నుంచి



రాజీనామా పత్రం అందజేస్తున్న లక్ష్మి

స్థానికంగా నెలకొన్న రాజకీయ ఒత్తిళ్లతో వార్డు ప్రజలకు ఎలాంటి అభివద్ధి పనులు చేపట్టలేక పోయా నని అందుకుకు బాధ్యత వహిస్తూ తన వార్డు సభ్య త్వనికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. లక్ష్మి భర్త కోటేశ్వర రావు వైసిపి సభ్యత్వనికికు రాజీనామా చేశాడు. రాజీనామా పత్రాన్ని వైసిపి పట్టణ కన్వీనర్ కుందేటి రమేష్‌కు అందజేశారు.

నూతన కమిటీ ఎన్నిక

కారంచేడు : మండల కేంద్రమైన కారంచేడులో శ్రీ ప్రసన్నాంజనేయ ఆటో వర్కర్స్ యూనియన్ సమావేశం బుధవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్.మజుందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మజుందర్ మాట్లాడుతూ రవాణా రంగం కార్మికులు అధికారుల వేధింపులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ వేధింపులను కార్మికులందరూ ఐక్యంగ ఎదుర్కోవాలన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా సిఐటియు నాయకుడు పి. కొండయ్య. మండల అధ్యక్షుడిగా ఆవులమంద వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా దేవరకొండ రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా కరుణాకరన్ ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా భీమవరపు గోపి, పి. అంకయ్య, శంకర్ కోశాధికారిగా, బాజీ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు భయ్యాశంకర్, అనిత, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

పొగాకు ఉత్పత్తులతో ఆరోగ్యానికి హాని

బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ

ప్రజాశక్తి-బాపట్ల

పొగాకు ఉత్పత్తులు ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, పొగాకు వినియోగానికి ప్రజలు దూరంగా ఉండాలని బాపట్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ తెలిపారు. ప్రపంచ పొగాకు ఉత్పత్తుల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం ర్యాలీ నిర్వహిం చారు. ఈ ర్యాలీని డాక్టర్ విజయమ్మ ప్రారంభించారు. అనంతరం డాక్టర్ విజయమ్మ మాటా డుతూ పొగాకు ఉత్పత్తుల వినియోగం కారణంగా పర్యావరణం కాలుష్యం కోరల్లో చిక్కుక్కుపోతుందన్నారు. దీంతో ప్రజల ఆయుర్ధాయం క్షీణిస్తుందన్నారు. పొగాకు ఏ రూపంలో వినియోగించిన మానవాళి ఆరోగ్యంపై నిశ్శబ్ధ హానికి దారి తీస్తుందన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల పరిధిలో సిగరెట్, ఇతర పొగాకు ఉత్పత్తుల విక్రయాలను నిషేధిం చాలన్నారు. ధూమపానంతో ప్రపంచ వ్యాప్తంగా ఏటా 8 మిలియన్ల



కొల్లూరులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది



ర్యాటీని ప్రారంభిస్తున్న డాక్టర్ విజయమ్మ

మంది మత్యువాత పడుతున్నారన్నారు. సిగరెట్ ధూమపానంతో నాలుగు వేల రకాల రసాయనాలు మానవ అవయవాలపై ప్రభావం చూపి నోటి, గొంతు కేన్సర్‌ను దారితీస్తుందన్నారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం పట్ల ప్రజలు అప్రమత్తమై ప్రజారోగ్య పరిరక్షణకు సమిష్టి కషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ స్టాఫ్ ఇమ్యూనైజేషన్ అధికారి టి.వెంకటేశ్వర్లు, బి. రోహిణి రత్నశ్రీ ,సౌజన్య , దంత వైద్యులు సరళ , జిల్లా పొగాకు నియంత్రణ సోషల్ వర్కర్స్ పి.సుజాత, బి.రమేష్ , ఇస్మాయిల్లు, లక్ష్మి , యుగంధర్, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **భట్టిప్రోలు :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని భట్టిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్యకేంద్రం సిబ్బంది మాట్లాడుతూ పొగాకు వినియోగం వల్ల కేన్సర్ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా సిగరెట్, బీడీ, గుట్కా, తంబకు వల్ల ప్రాణాంతకమైన వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు వీటికి దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యకుంద్రం వైద్యుడు డాక్టర్ శ్రీనివాసరావు,సిహెచ్ఒ మాతయ్య, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కొల్లూరు :** పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వైద్యసిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. సుష్మాసేన్ మాట్లాడుతూ ధూమపానం వల్ల టిబి వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. టిబి వ్యాధి అత్యంత ప్రాణాంతకమైన వ్యాధి అని తెలిపారు. పొగాకు ఉత్పత్తులతో తయారు చేసిన సిగరెట్లు బీడీలు చుట్టలు తాగడం వల్ల కేన్సర్ వ్యాధి బారీన పడే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **కారంచేడు :** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని స్వర్ణ, దగ్గుబాడు గ్రామాలలో వైద్యసిబ్బంది ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ బయ్యు శంకర్, దగ్గుబాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు డాక్టర్ కష్ణ బాబు, ఎంపిహెచ్ఒ భాస్కరరావు, సుధాకర్‌రావు. శారమ్మ, స్వర్ణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హష్మ ప్రియ, ఎంఎల్‌హెచ్‌పిలు అనూష, నూర్జహాన్, అశ్విని, ఎఎన్‌ఎంలు నాగలక్ష్మి సౌజన్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు స్లీపర్ కోచ్ బస్ ప్రారంభం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి టు హైదరాబాద్‌కు నాన్ ఏసి స్లీపర్ కోచ్ బస్సును ఆర్టీసీ నెల్లూరు జోనల్ చైర్మన్ బత్తుల సుప్రజారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు. కనిగిరి ఆర్టీసీ డిపోకు ఈ బస్సు నూతనంగా మంజూరైంది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్లీపర్ కోచ్ బస్సు సర్వీసును ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిపిటివో బి సుధాకర్‌బాబు, కనిగిరి డిపో మేనేజర్ శ్రీమన్నారాయణ, మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు.

రూడ్‌సెట్‌లో బ్యూటీపార్లర్‌లో ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

గ్రామీణాభివృద్ధి మరియు స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (రూడ్ సెట్) ఆధ్వర్యంలో బ్యూటీ పార్లర్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఒంగోలు భాగ్య నగర్‌లో జూన్ 19 నుండి 30 రోజులు ఉచిత శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కాలంలో భోజనం, వసతి పూర్తిగా ఉచితమని, ప్రకాశం జిల్లాకి చెందిన మహిళలు మాత్రమే అర్హులన్నారు. వయస్సు 19 నుండి 45 మధ్య కలిగిన వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 94925 83484, 95733 63141 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

వైసిపి ప్రభుత్వంలోనే అందరికీ సమన్యాయం

ప్రజాశక్తి-దరిశి

వైసిపి ప్రభుత్వంలోనే అన్నివర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ అన్నారు. బుధవారం దరిశి నగరపంచాయితీలోని 9, 4 వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటింటికి వెళ్ళి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ వైవి సుబ్బయ్య, రాష్ట్రకార్పోరేషన్ డైరెక్టరు కుమ్మిత అంజిరెడ్డి, కమిషనరు మహేష్, కౌన్సిలరు విసిరెడ్డి, నాయకులు నాగమణి, మిల్లరు బుజ్జి పాల్గొన్నారు.

దుర్వాసన భరించలేకపోతున్నాం..

ప్రజాశక్తి-పామూరు

పామూరు పాత చెరువులో నీళ్ళు లేకపోవడం వల్ల చెరువులోని చేపలు చనిపోయాయి. 10వ వార్డు నివాస ప్రాంత ప్రజలు సాయంత్రం రాత్రి వేళల్లో దుర్వాసన భరించలేకపోతున్నారని, అనారోగ్యం పాడిన పడే అవకాశం ఉందని, వెంటనే పంచాయతీ అధికారులు నీళ్లలో బ్లీచింగ్ పౌడర్ చల్లి దుర్వాసన కట్టాలని సిఎస్‌పురం రోడ్డు శాఖ కార్మికులు శంకర్ తెలిపారు. ఈ మేరకు సిపిఎం ఆధ్వర్యంలో పంచాయతీ ఈవోకి అర్జీ అందజేశారు. కార్యక్రమంలో 11వ వార్డ్ మెంబర్ షేక్ ఇస్మాయిల్, షేక్ మహపీరా, శివరామయ్య, కే శంకర్, వి.మాధవకష్ణ పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలపై ప్రత్యేక స్పందన

ప్రజాశక్తి-కురిచేడు

జగనన్న గృహాలు పూర్తి చేసేందుకు బుధవారం స్థానిక కురిచేడులోని మండల పరిషత్ కార్యాలయంలో యం.పి.పి. బెల్లం కోటేశ్వరమ్మ అధ్యక్షతన గృహ నిర్మాణాలపై ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని దర్శి శాసన సభ్యులు మద్దిశెట్టి వేణుగోపాల్ నిర్వహించారు. మండలంలోని 11 సచివాలయాల పరిధిలోని గ్రామాల అధికారులు, నాయకులు, లబ్ధిదారులతో ఈ స్పందన కార్యక్రమం నిర్వహించారు. గృహాలు నిర్మించుకున్నా బిల్లులు మంజూరు కావడం లేదని లబ్ధిదారులు వాపోయారు. అనంతరం మండలంలోని వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హౌసింగ్ డి.ఇ. వి.నిర్భయరావు, ఎ.ఇ. మల్లిఖార్జున, ఇన్‌ఛార్జ్ యం.పి.డి.ఒ.వసంత్ నాయక్, యం.ఆర్.ఒ. నాగుల్ మీరా యస్.ఐ. యం. దేవ కుమార్ పాల్గొన్నారు.

హాజరుకాని జడ్.పి.టి.సి.

కురిచేడులో బుధవారం జరిగిన గృహ నిర్మాణ స్పందన కార్యక్రమానికి కురిచేడు జడ్.పి.టి.సి. నుసుం వెంకట నాగిరెడ్డి హాజరుకాలేదు. బూచేపల్లి గ్రూపునకు, ఎమ్మెల్యే గ్రూపునకు మధ్య ఉన్న విభేదాల కారణంగానే జడ్.పి.టి.సి. హాజరు కాలేదని మండల ప్రజలు అనుకుంటున్నారు.


దళితుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-దరిశి

గ్రామాలలో దళితుల సమస్యలు పరిష్కరించాలని దళిత సంఘం నాయకులు ప్రేమ్‌కుమార్, మార్కు అన్నారు. మండలంలోని చందలూరు గ్రామంలో ఎస్‌సి కాలనీలో పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమం సర్పంచ్ మారెళ్ల రమణ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో తహశీల్దారు కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ రామారావు, విఆర్ఒ శ్రీనివాసరావు, సోషల్‌వేల్ఫేర్ డిపార్టుమెంటు అధికారి ప్రతాప్‌రెడ్డి, కొండలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా శిద్దా వివాహ వార్షికోత్సవం

భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహణ



కేక్ కట్ చేస్తున్న శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి

ప్రజాశక్తి-చీమకుర్తి

రాష్ట్ర మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతుల వివాహ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బుధవారం స్థానిక హరిహర క్షేత్రంలో గోల్డెన్ గ్రానైట్ జనరల్ మేనేజర్ ఏ.గిరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆలయ వేదపండితులు శిద్దా రాఘవరావు దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ డైరెక్టర్, యువ పారిశ్రామికవేత్త శిద్దా సుధీర్‌కుమార్‌తో కలిసి భారీ కేక్ కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. హరిహరక్షేత్రంలోని ఆలయ సముదాయంలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ చేతుల మీదుగా వివిధ సేవాకార్యక్రమాలు నిర్వహించారు. కరోనాకాలంలో మండలంలో విశేష వైద్య సేవలందించిన ఏఎన్ఎం, ఆశా వర్కర్స్, హెల్త్ అసిస్టెంట్స్, మేల్ అసిస్టెంట్‌లు, సూపర్‌వైజర్లు 300 మందికి చీరలు, దుస్తులు పంపిణీ చేసి సత్కరించారు. ఈ ఏడాది మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. గోల్డెన్ గ్రానైట్‌లో విధులు నిర్వహిస్తూ గుండెపోటుతో మృతి చెందిన తన్నీరు సులోచన కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో వాసవి గ్రానైట్ అధినేతలు శిద్దా వెంకటేశ్వరరావు, శిద్దా పాండురంగారావు, శిద్దా సుధాకర్, మద్దిపాడు ఏఎంసి మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, గోల్డెన్ గ్రానైట్ మేనేజర్ ఏ గిరిబాబు, మండవ ట్రాన్స్‌పోర్ట్సు అధినేతలు మండవ శ్రీనివాసరావు, మండవ గోపి, ఎస్ఆర్ఆర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ స్టాఫ్ అద్దంకి మురళీకృష్ణ, అద్దంకి కృష్ణప్రసాద్, యువ పారిశ్రామికవేత్తలు బొమ్మిశెట్టి కిరణ్, చల్లగండ్ల హనుమంతరావు, రోటరీక్లబ్ నాయకులు ముప్పూరి చలమయ్య, పి.శ్రీనివాసమూర్తి, మండల సిహెచ్ఒ మాధవరావు, బల్లికురవ జ్యోతి గ్రానైట్ మేనేజర్ కృష్ణ, వెలుగు సుబ్బారావు, ఫణికుమార్, ఆలపాటి నరసింహారావు పాల్గొన్నారు.



మొదలవుతున్న తిరునాళ్ల

నరసింహుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి -శింగరాయకొండ

శింగరాయకొండ మండలం, పాత శింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి. మంగళవారం రాత్రి అంకురార్పణతో మొదలుపెట్టిన దేవస్థానం బుధవారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమంతో పూర్తిగా మొదలుపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టు పక్కల గ్రామాల నుంచి మహిళలు భారీగా తరలివచ్చారు. బుధవారం రాత్రి నరసింహస్వామి చంద్రప్రభ వాహనంపై గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. దేవస్థానం పాలక మండల చైర్మన్ పామర్తి మాధవరావు కార్యనిర్వహణ అధికారి పి కష్ణవేణి, ప్రధాన అర్చకులు ఉదయగిరి వెంకట లక్ష్మీ నరసింహచార్యులు పాల్గొన్నారు.

పొగాకు వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని కట్టావారిపాలెం గ్రామంలో బుదవారం అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక మన ఊరి ఆరోగ్య వికాసం స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో విద్యార్థులు, యువకులు పొగాకు పదార్థాలకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు ఉన్నం మారుతి ప్రసాదు, కె.కిశోరు పాల్గొన్నారు.

రుణాల రికవరీ తప్పనిసరిగా చేయాలి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

గ్రామ సంఘాలలో స్త్రీనిధి, ఉన్నతి, ఎస్ వి ఈ పి, పిఓపి రుణాల రికవరీ 100 శాతం తప్పనిసరిగా చేయాలని డిఆర్డిఏ వైయస్సార్ కెపి ఎపిఎం రమేష్ బాబు వివోఏలను కోరారు. స్థానికఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజారులో బుధవారం వివోఏలు గ్రామ సంఘాల కమిటీ సభ్యులతో మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్త్రీనిధి మేనేజర్ సులోచన, సిసి మనోకుమారి, అకౌంటెంట్ నాగమణి, వివోఏలు, గ్రామ సంఘాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

ప్రజాశక్తి-దరిశి

స్థానిక కురిచేడు రోడ్‌లోని ఎరువులు దుకాణాన్ని అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎఒ బాలక్రిష్ణనాయక్ మాట్లాడుతూ రైతులు రశీదులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.



చర్చి ఎదుట కూర్చొని నిరసన తెలుపుతున్న దృశ్యం

చర్చికి తాళం వేసి అడ్డుకుంటున్నారు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలంలోని మల్లాపాలెం గ్రామంలో 2012వ సంవత్సరం నుంచి నడుస్తున్న చర్చికి కొందరు తాళం వేసి, చర్చికి వెళ్లే దారిలో కంప వేసి రాకుండా అడ్డుకుంటున్నారని బాధితులు వాపోయారు. ఈ మేరకు బాధితులు దళిత బహుజన హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గొట్టెముక్కల సుజాత ఆధ్వర్యంలో బుధవారం యర్రగొండపాలెంలోని ఇంచార్జి తహశిల్దార్ కె దాసుకు వినతి పత్రం అందజేశారు. ఎప్పటి నుంచో నిర్వహించకుంటున్న చర్చికి వెళ్లకుండా అడ్డు తగులుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్నె భాస్కర్, మాదాసు యేసురత్నం, పంది శీలమ్మ, చేకూరి అంకమ్మ, జ్యోతి, ఏస్తేరు, చెన్నమ్మ, బాలకాశయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుల మన్ననలు పొందాలి

ప్రజాశక్తి-కొండపి

ప్రతి అధికారి తన ఉద్యోగంలో ఉన్నంత కాలం ఎప్పుడు రైతులతో మమేకమై రైతుల మన్ననలు పొందాలని పొగాకు బోర్డు సెక్రటరి ఇన్‌చార్జి మరియు మేనేజర(ఆక్షన్స్) డి.వేణుగోపాల్ అన్నారు. బుదవారం నాడు కొండపి పొగాకు బోర్డు కార్యాలయంలో పీల్ట్ అదికారిగా పనిచేసి పదవీ విరమణ చేయుచున్న మచ్చా సుదాకర్‌రావుకు ఉద్యోగవిరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒంగోలు పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ యం.లక్ష్మణరావు, పొగాకు బోర్డు సభ్యులు బి.బ్రహ్మయ్య, ఐటిసి కంపెనీ మార్కెంటింగ్ మేనేజర్ ప్రవీణ్, రిటైర్డ్ పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్లు కె.చంద్రశేఖర్‌రావు, శ్రీనివాసులనాయుడు, రిటైర్డ్ మేనేజర్(ఆక్షన్స్) కె.మదుసూదనరావు ప్రసంగించారు.

ఉపాధి పనుల తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చిన్నదోర్నాల గ్రామ పంచాయతీ నందు జరుగుతున్న ఉపాధి పనులను డ్వామా పీడీ శీనారెడ్డి బుధవారం తనిఖీ చేశారు. బయన్న చెంచు గూడెంను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏపీఓ అన్నపూర్ణ, ఐటీడీఏ ఏపీఓ ఉమామ మహేష్, ఈసీ శ్రీనివాస్‌రెడ్డి, సాంకేతిక సహయకులు షేక్ లాలాహమ్మద్, సాగర్ పాల్గొన్నారు.

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి-జరుగుమల్లి

మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు ప్రకటించిన మహిళా మేనిఫెస్టో మహిళల అభ్యున్నతికి దోహదం చేస్తుందని స్టేట్ మహిళా అధికార ప్రతినిధి, జరుగుమల్లి మాజీ ఎంపిపి పేముల విజయనిర్మల అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రబాబు చిత్ర పటానికి రాష్ట్ర మహిళా అదికార ప్రతినిధి బుధవారం మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు, దగ్గుమాటి సుబ్బారెడ్డి, నల్లమోతు వెంకటేశ్వర్లు, చదలవాడ బ్రహ్మేంద్రం, బలరామిరెడ్డి, నరాల సోమయ్య పాల్గొన్నారు.

శింగరాయకొండ: శింగరాయకొండ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రాజమండ్రిలో నిర్వహించిన మహానాడు సందర్భంగా బీసీలపై వరాల జల్లు కురిపించడంతో కొండేపి నియోజకవర్గ టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు మించల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వేల్పుల సింగయ్య, చీమకుర్తి కష్ణ, షేక్ సనావుళ్ల పాల్గొన్నారు.

కొండపి; టిడిపి అదినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడులో విడుదల చేసిన మేనిఫెస్టోను హర్షిస్తూ చంద్రబాబునాయుడు చిత్రపటానికి కొండపి మండల బిసి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బిసి నాయకులు బత్తుల నారాయణ స్వామి, దేపూరి సుబ్బారావు, మాజి యంపిపి దేపూరి రత్తమ్మ పాల్గొన్నారు.

వైసిపి నేతలకు వణుకు పుడుతోంది..

టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు బాలాజీ

ప్రజాశక్తి-దరిశి

రాజమండ్రిలో జరిగిన మహానాడులో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు భవిష్యత్‌కు గ్యారంటీ పేరుతో ప్రకటించిన మ్యానిఫెస్టోను చూసి వైసిపి నాయకులకు వణుకు పుడుతుందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంటు అధ్యక్షులు నూకసాని బాలాజీ అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావుతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. బాలాజీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పల్లకి మోస్తున్నట్లు ఫ్లెక్సీలు వేయడం వైసిపికి మంచిది కాదని విమర్శించారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, పార్లమెంటు ఉపాధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, నగరపంచాయితీ వైస్‌చైర్మన్ తలారి కోటయ్య పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పేదలకు పెత్తనందారులకు మధ్య యుద్ధం' అనే కొటేషన్స్‌తో అధికార వైసీపీ నాయకులుమంగళవారం అర్ధరాత్రి మార్కాపురం పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో చంద్రబాబు పల్లకిని పవన్ కళ్యాణ్ మోస్తున్నట్టు చిత్రీకరిస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీంతో జనసేన నాయకులు వెంటనే ఆధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని కోరతూ బుధవారం మార్కాపురం మునిసిపాల్ అధికారులు, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎం.భీమానాయక్‌లను వారి కార్యాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్, నాయకులు పాల్గొన్నారు.

ధూమపాన వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పొగాకు వాడకం వల్ల కలిగే ప్రమాదాన్ని తెలిపేందుకు ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవాన్ని పాటిస్తున్నట్లు జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కె.రాహుల్ తెలిపారు. బుధవారం ప్రపంచ పొగాకు వ్యతిరేఖ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య,ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆషా కార్యకర్తలు, పాల్గొన్నారు.

మండల పరిధిలోని గజ్జలకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుమిత ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలోమార్కాపురం అర్బన్ మల్టీపర్పస్ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ ఆర్ నాగేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కాపలాదారు నియామకం'లో ఫిర్యాదుపై విచారణ

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాత్రి కాపలాదారు ఉద్యోగ నియామకంలో అవకతవకలు జరిగాయని జిల్లా స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌కు ఫిర్యాదు రావడంతో జిల్లా ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వర్ బుధవారం హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా పిర్యాదుదారులు మాట్లాడుతూ పాఠశాలలో పనిచేస్తున్న నలుగురు సభ్యులకు అర్హత ఉన్నపటికీ ప్రధానోపాధ్యాయులు ఏకపక్షంగా ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా ఎన్నిక చేశారని, తక్షణమే ఆ నియామకాన్ని రద్దు చేసి, మళ్ళీ కమిటీని సమావేశపరిచి అందరికి ఆమోదాంతో నియామకం చేపట్టాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన పాఠశాల ప్రధానోపాధ్యాయునిపై శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యాకమిటీ వైస్ ఛైర్మెన్ మురహరి నరసయ్య మరికొందరు సభ్యులు కోరారు. కార్యక్రమంలో జిల్లా ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వర్, మండల విద్యాశాఖాధికారి పెద్దిరాజు రాజు, ప్రధానోపాధ్యాయులు సురేష్‌బాబు, విద్యాకమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ గఫార్

ధూమపానం ఆరోగ్యానికి హానికరం

ప్రజాశక్తి-కనిగిరి

ధూమపానం ఆరోగ్యానికి హానికరమని మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కనిగిరి ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ అబ్దుల్ కలాం తెలియజేశారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురష్కరించుకొని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలలో అవగాహన కార్యక్రమాన్ని వైద్యఆరోగ్యశాఖ, గుడ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో గుడ్‌హెల్ప్ డైరక్టర్ మంద్రు రమేష్‌బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పలు శుభకార్యాలలో ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-కొండపి

పెరిదేపి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు రావిపాటి శ్రీనివాసులు మనవడు రాకేష్‌కు నూతన వస్త్రాలు బహుకరణ వేడుకలో కొండపి శాసన సభ్యులు డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి పాల్గొని బాలుడిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో కామేపల్లి మాజీ సర్పంచ్ ఏలూరి రాంబాబు, పోకూరి రవీంద్రబాబు, నారాల సోమయ్య పాల్గొన్నారు.



సుకుమార్ దంపతులను సన్మానిస్తున్న ఉద్యోగులు

'ఎల్ఐసి' ఎఎఒకు సన్మానం

ప్రజాశక్తి-కనిగిరి

కనిగిరి ఎల్ఐసి ఎస్ఓలో ఎఎఒగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన సిహెచ్.సుకుమార్‌కు ఉద్యోగులు బుధవారం సన్మానించారు. సుకుమార్ ఉద్యోగ విరమణ కార్యక్రమం కనిగిరి ఎల్ఐసి ఎస్ఓ మేనేజర్ పి.వెంకటచిన్నసుబ్బయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుకుమార్ సేవలు మరువలేనివన్నారు. అనంతరం సుకుమార్, వారి శ్రీమతి హెలెన్‌గ్రేస్ దంపతులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కందుకూరు బ్రాంచి ఎఓ పి.వెంకటేశ్వరరెడ్డి, రిటైర్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డి.శ్రీనివాసులు, డిఓలు సిఎల్‌కె.ప్రసాద్, శ్రీవర్ధన్‌రెడ్డి, పాండురంగారెడ్డి, పి.కొండలరావు, ఎస్ఐసి ఎఓఐ సౌత్‌సెంట్రల్ జోన్ కమిటి సభ్యులు పిఎం.కొండయ్య పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠినచర్యలు

విజిలెన్స్ అడిషనల్ ఎస్‌పి భవానిహర్ష

ప్రజాశక్తి-పొదిలి

ఎరువులు, పురుగుమందుల దుకాణాల యజమానలు నకిలీ విత్తనాలు, ఎంఆర్‌పికి మంచి అధిక ధరలకు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని విజిలెన్స్ అడిషనల్ ఎస్‌పి భవానిహర్ష అన్నారు. బుధవారం పొదిలి పట్టణంలోని శ్రీ భవానీ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్, శ్రీ లక్ష్మి శ్రీనివాస ఫెర్టిలైజర్స్ మరియు శ్రీ వెంకటేశ్వర కాఫీ అండ్ జనరల్ స్టోర్స్ మూడు దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. వ్యవసాయ సీజన్ ప్రారంభం నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్త తనిఖీలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ ఇక్కడ దుకాణాల యజమానులు చేసిన చిన్నచిన్న పొరపాట్లను గుర్తించామన్నారు. రికార్డులు అప్ డేట్ చేయకపోవడం, కొందరు అమ్మకాలను సంబంధించి వనరుల ధృవపత్రం కలిగి ఉండకపోవడం వంటివి గుర్తించి వారికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుమారు రూ.9.5 లక్షల విలువ గల సరుకుల అమ్మకాలను రికార్డులు సరిచేసుకునేంత వరకు తాత్కాలికంగా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. రికార్డులు సక్రమంగా నిర్వహించాలని, విత్తనాలను ఎంఆర్‌పికి మించి అమ్మవద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో విజిలెన్స్ సిఐ కె.రాఘవరావు, ఎస్ఐ కెవి.వెంగళరెడ్డి, విజిలెన్స్ ఏవో సంగమేశ్వరరెడ్డి, స్థానిక ఏఓ ఎస్‌కె జైనులాబ్దిన్ పాల్గొన్నారు.



విత్తనాల దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

తైక్వాండో విజేతలకు బెల్టులు ప్రదానం

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని కట్టావారిపాలెంలో గత మూడు వారాల నుండి తైక్వాండో వేసవి శిక్షణ పొందుతున్న విద్యార్థులకు పరీక్షలు బుధవారం నాడు నిర్వహించారు. వారిలో విజేతలైన విద్యార్థులకు పసుపు గుర్తింపు బెల్టులను ప్రదానం చేశారు. అంతర్జాతీయ తైక్వాండో శిక్షకులు ఉన్నం మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ మొత్తం 53 మంది విద్యార్థులకు తైక్వాండో పరీక్షలు నిర్వహించామని, వారిలో 31 మంది పసుపు గ్రేడ్ బెల్ట్ అర్హత సాధించారని తెలియచేశారు. గత ఐదు సంవత్సరాల నుండి వేసవి సెలవుల్లో విద్యార్థులకు తైక్వాండో, యోగా శిక్షణకు ఆర్థిక వనరులు సమకూరుస్తున్న ఎన్.ఆర్.ఐలు దర్మవరపు ప్రసాద్, బెజవాడ వెంకట్‌ను మరియు మన ఊరి వికాసం కార్యకర్తలను ఆయన అభినందించారు. కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు కె.కిశోర్, లీలామైత్రి బాలాజీ పాల్గొన్నారు.



తైక్వాండో విజేతలు వీరే..

6వ రౌండ్ పొగాకు కొనుగోళ్లు ప్రారంభం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రంలో 6వ రౌండ్ పొగాకు కొనుగోళ్లు బుధవారం నుంచి ప్రారంభమయ్యాయని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. 5వ రౌండ్ పూర్తి అయ్యేనాటికి 7.23 మిలియన్ల పొగాకు అమ్మకం జరిగినందన్నారు. వాటి విలువ రూ.142.28 కోట్లు ఉందన్నారు. 5వ రౌండ్ పూర్తి అయ్యేనాటికి సరాసరి ధర రూ.196.61 పలికిందన్నారు. ఇప్పటివరకు గరిష్ఠ ధర కిలో రూ.201, కనిష్ఠ ధర కిలో రూ.150 పలికిందని, వాటిలో పాటు బ్రైట్ రకం పొగాక సరాసరి ధర రూ.198.27, మీడియం రకం పొగాకు సరాసరి ధర రూ.196.64, లోగ్రేడ్ పొగాకు సరాసరి ధర రూ.193.63 పలికిందన్నారు.

బుధవారం నాడు వేలం కేంద్రానికి జువ్విగుంట, అయ్యవారిపాలెం, తంగెళ్ల, జాళ్లపాలెం, పీరాపురం గ్రామాలకు చెందిన పొగాకు రైతులు 938 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 887 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 51 బేళ్లు వివిధ కారణాల చేత తిరుగుముఖం పట్టాయి. వాటిలో గరిష్ఠ ధర రూ.201, కనిష్ఠ రూ.150, సరాసరి ధర రూ.197.06 పలికిందని వేలం నిర్వహణాధికారి తెలిపారు.

కనిగిరి: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని పొగాకు వేలం కేంద్రాన్ని ఎమ్మెల్యే బుర్రామధుసూదన్‌యాదవ్ సందర్శించి.. వేలం తీరును పరిశీలించారు. పొగాకు రైతులకు గిట్టుబాటు ధర లభించేలా బోర్డు అధికారులు చూడాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం కృషిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, వైసీపీ నాయకులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కనిగిరిలో పొగాకు బేళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బుర్రా

గోనెసంచిలో మగశిశువు

రెవెన్యూ సిబ్బంది చొరవతో క్షేమం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

అప్పుడే పుట్టిన మగశిశువును గోనెసంచిలో ఉంచి.. గుర్తుతెలియని వ్యక్తులు గిద్దలూరు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో బుధవారం వదిలి వెళ్లారు. ఆ గోనెసంచిని పందులు లాక్కెళ్తుండగా చూసిన అక్కడి రెవెన్యూ సిబ్బంది.. పందులను తరిమికొట్టి శిశువును గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో అప్పగించారు. ప్రస్తుతం మగ శిశువు క్షేమంగా ఉన్నాడు. శిశువు ఎవరనేది పోలీసులు విచారణ చేస్తున్నారు.



ఆసుపత్రిలో ఉన్న మగశిశువు



శంకర్ నేత్ర వైద్యశాలకు వెళుతున్న పేషెంట్లు

పిసిపల్లిలో వైఎస్ఆర్ కంటి పరీక్షలు

ప్రజాశక్తి-పిసిపల్లి

పిసిపల్లి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో బుధవారం కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు డాక్టర్ ఎ.నాగరాజ్యలక్ష్మీ తెలిపారు. మొత్తం కంటి శుక్లాలకు సంబంధించి 92 మందికి పరీక్షలు చేయగా 62 మందిని గుర్తించారు. 52 మందిని పెద్దకాకానిలో ఉన్న శంకర్ నేత్ర వైద్యశాలకు వాహనంలో ఆమె తెలిపారు. మిగతా వారిని ఈ నెల 2వ తేదిన వైద్యశాలకు వెళ్ళనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు సిబ్బంది, హెచ్ఇఓ అక్బర్‌బాషా, ఆశావర్కర్లు, ఎఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

సొంత నిధులతో బోరు బావి ఏర్పాటు

ప్రజాశక్తి-కొమరోలు

మండలంలోని అల్లినగరం పంచాయతీలోని వట్టివేపవానిపల్లె గ్రామంలో బోరు బావిని తవ్వించారు. ఆ గ్రామంలో గత రెండు, మూడు నెలల నుండి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న సమయంలో గ్రామ ప్రజల కోరిక మేరకు సర్పంచ్ బంగారు రత్నాలు సొంత నిధులతో బోరు బావి తవ్వించారు. కార్యక్రమంలో అల్లినగరం ఎంపీటీసీ జాజం రమణయ్య, వైసిపి నాయకులు బంగారు విశ్వరూపం, గోల్కొండ సుభాన్, కనగారి రామలింగయ్య పాల్గొన్నారు.

మహిళల అభ్యున్నతికి దోహదం

ప్రజాశక్తి-పొన్నలూరు

మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు ప్రకటించిన మహిళా మ్యానిఫెస్టో మహిళల అభ్యున్నతికి దోహదం చేస్తోందని ఎంపిటిసి గంధం స్వప్న, టిడిపి మహిళా అధ్యక్షురాలు తన్నీరు మౌనిక అన్నారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పాలన మొత్తం మహిళలపై వేధింపులు, కక్ష్య సాధింపులతో సాగుతోందని ఆరోపించారు. మహానాడు వేదికగా చంద్రబాబునాయుడు మహిళలపై వరాల జల్లు కురిపించారని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, ఉపాధ్యక్షులు తానికొండ మహేంద్ర, క్లస్టర్ ఇన్‌చార్జి దాసరి కష్ణారావు, నియోజకవర్గ టిడిపి మీడియా కోఆర్డినేటర్ నేలపాటి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

ఏరువాకను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పొన్నలూరు

ప్రకాశం జిల్లా అభివద్ధి వేదిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల నాలుగున త్రోవగుంట వద్ద జరిగే ఏరువాక కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా అభివద్ధి వేదిక కన్వీనర్ చుండూరి రంగారావు కోరారు. బుధవారం పొన్నలూరు మండలంలోని చావటపాలెం, విప్పగుంట గ్రామాల్లో పర్యటించి రైతులతో మాట్లాడుతూ రైతాంగ వ్యతిరేక నల్ల చట్టాలకి వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో రైతులు నిర్వహించిన పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు చేయలేదన్నారు. కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర సమితి సభ్యులు కె.వీరారెడ్డి పాల్గొన్నారు.

కుంచేపల్లిలో చర్చి ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

మండలంలోని కుంచేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన చర్చిని గ్రామ సర్పంచ్ వరికుంట్ల కాంతమ్మ, డేవిడ్ దంపతులు బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. చర్చి పైకప్పు నిర్మాణానికి సర్పంచ్ కుమారుడు, రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి, స్నేహ పండు చికెన్ సెంటర్ యజమాని వరికుంట్ల అనిల్ కుమార్ రూ.4.30 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులను, అనిల్ కుమార్‌ను గ్రామస్తులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో చర్చి ఫాస్టర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



చర్చిని ప్రారంభిస్తున్న సర్పంచ్ దంపతులు

వైసిపి పాలనలో పడకేసిన అభివృద్ధి



మాట్లాడుతున్న జనసేన నాయకులు

ప్రజాశక్తి-రేపల్లె

ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి పడకేసిందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాతంశెట్టి మహేష్ విమర్శించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి పాలన నాలుగేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా బైకు ర్యాలీలు ఎందుకని ప్రశ్నించారు. ఎం సాధించారని బైకులు నిర్వహిస్తున్నారో చెపాల్పన్నారు. 2019 ఎన్నిక మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 98 శాతం అమలు చేసామంటూ అసత్య ప్రచారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. రాష్ట్రానికి రాజధాని అమరావతి లేకుండా చేసి, మూడు రాజధానులంటూ రాజధాని లేని రాష్ట్రంగా చేసినందుకు ర్యాలీలు చేస్తున్నారా అని ఆయన ఎద్దేవ చేశారు. ఇసుక కొరతను సష్టించి భవన నిర్మాణ రంగం కార్మికుల జీవితాలతో ఆడుకున్నారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామని రివర్స్ టెండర్లను వేసి ఎందుకు పూర్త చేయలేదో చెప్పాలన్నారు. నిరుద్యోగుల కోసం ప్రతి సంవత్సరం జనవరిలో జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీలు గుప్పించ్చి, మోసం చేయలేదా అని ప్రశ్నించారు. నిత్యావసరాల ధరలు, విద్యుత్ ఛార్జీలు,ఇంటి పన్నులు, చెత్త పన్నులు, ఆర్‌టిసి ఛార్జీలు పెంచడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సాయి, బత్తుల మల్లి, డి.గురు బ్రహ్మం డి.రాజశేఖర్, కె.రవి కుమార్, పి.పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రహదారిపై గుంతలు..

రాకపోకలకు వాహన చోదకుల అవస్థలు


గుంతలమయంగా మారిన రహదారి

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

గిద్దలూరు, కొమరోలు మండల కేంద్రాలను కలిపే ఆర్‌అండ్‌బి రహదారిగా గుంతల మయంగా మారింది. దీంతో ఈ రహదారిపై రాకపోకలు సాగించేందుకు వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ఈ రహదారిపై నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. గిద్దలూరు పట్టణ నుంచి కొమరోలు వెళ్లే రహదారిలో ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర నుంచి నరవ కొండ వరకూ రెండు కిలోమీటర్ల పొడవునా రహదారిపై అడుగడుగునా గుంతలు ఏర్పాడ్డాయి. గుంతల రోడ్డుపై రాకపోకలు సాగించేందుకు వాహన చోదులు అవస్థలు పడుతున్నారు. రాత్రి సమయంలో దగ్గరకు వచ్చే వరకూ గుంతలు కనపడక పోవడంతో ప్రమాదాలకు బారీన పడాల్సి వస్తుంది. రోడ్డు వెడల్పు తక్కువగా ఉండటం ఎక్కడపడితే అక్కడ గుంతలు ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహన దారులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు రహదారిపై గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరుతున్నారు.


ఎస్ఐకి వినతి పత్రం అందజేస్తున్న జనసేన పార్టీ నాయకులు


ఫ్లెక్సీలు తొలగించాలని వినతి


అద్దంకి : విద్వేషాలను రెచ్చగొట్టేలా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లేలా, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను కించపరుస్తూ వైసిపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను వెంటనే తొలగించి రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు ఎస్ఐకు, మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ అధికార వైసిపిఇలాంటి విద్వేషపూరిత ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయడం సమాజంలో అశాంతిని, అభద్రతను రేకెత్తిస్తోం దన్నారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఐటి అధ్యక్షుడు కాళేశ్వరరావు, నాయకులు అచ్చయ్య, సాంబ, శ్రీనివాస్ చారి, సుబ్బారావు, అనిల్, చిరంజీవి, అనిల్,తేజ, మురళి, అశోక్,చంద్ర, వీరాంజి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో విగ్రహ పున్ణ ప్రతిష్ట బుధవారం వేడుకగా నిర్వహిస్తున్నారు. ఐదు వందల సంవత్సరాల క్రితం నిర్మించిన ఆలయాన్ని గ్రామస్తులు, ఎన్ఆర్ఐలు, దాతల సహకారాలతో పునర్దరించారు. జయ విజయులు, గరుత్మంతుని నూతన విగ్రహాలు, నూతన ధ్వజస్తంభం ప్రతిష్ట వైభవంగా నిర్వహించారు. అనంతరం శ్రీ సీతారామ చంద్రులు, వేణుగోపాల స్వామి, రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహిం చారు. యాచమనేని సుధాకర్ పర్యవేక్షణలో శ్రీమాన్ నారాయణం బాల సుబ్రమణ్యం నేతత్వంలో వేదపండితుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాచమనేని నాగేశ్వరరావు, శ్రీదేవి, బిజినేపల్లి రాజశేఖర్, రాధాదేవి, గుమ్మడపు వాసుదేవరావు, సింధు, యాచమనేని జగన్నాధరావు, విజయ, రావు వేణుగోపాలరావు, సింధు దంపతులు పాల్గొన్నారు.


వేటపాలెంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ పోతుల సునీత


ఇంకొల్లులో స్వామివారి కల్యాణమహోత్సవం

శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానంలో

ప్రజాశక్తి-వేటపాలెం

స్థానిక శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానంలో శిలాధ్వజస్థంభం ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కోడూరి కిరణ్‌కుమార్ ఆయన సతీమణి రాధామాధవి, వైసిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైసిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ పోతుల సునీతను ఎన్నారై కిరణ్‌కుమార్ సత్కరించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మదాయశాఖ బాపట్ల జిల్లా ఎసి ఎం.పానకాలరావు, ఆలయ ఇఒ జివిఎల్.కుమార్, ఆలయ అర్చకులు నారాయణం అనంత పద్మానాభచార్యులు, శ్రీనివాసుల హనుమాచార్యులు, ముత్తేవి శశీకాంత్ ఆచార్యులు, పురప్రముఖులు ప్రత్తి వెంకట సుబ్బారావు,ప్రత్తి ముత్తుకుమరన్, కరణం మురళీ, వల్లంపట్ల మురళీకృష్ణ పాల్గొన్నారు.


సంతమాగులూరులో పూజలు నిర్వహిస్తున్న బూచేపల్లి

సంతమాగులూరులో

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండల పరిధిలోని ఏల్చూరు గ్రామంలో దేశమ్మ తల్లి త్రయాహానిక ప్రతిష్ట మహోత్సవం బుధవారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి అద్దంకి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కష్ణచైతన్య, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఓరుగంటి కోటిరెడ్డి. జడ్‌పి అడవి శ్రీనివాసరావు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.


కుర్చీలు అందజేస్తున్న దాతలు

కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి- అద్దంకి

పాలపర్తి జ్యోతిష్మతి, గాడేపల్లి దివాకర దత్తు పుట్టిన రోజు సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో స్థానిక శాఖా గ్రంథాలయానికి బుధవారం 25 కుర్చీలు బహూకరించారు. ఈ కార్యమ్రంలో రోటరీ ప్రెసిడెంట్ సందిరెడ్డి శ్రీనివాసరావు, గ్రంథ పాలకుడు సిహెచ్. సుగుణరావు, రోటరీ సభ్యులు తమ్మన శ్రీనివాసరావు, గాడేపల్లి దివాకర దత్తు, షేక్ మొహమ్మద్ రఫీ, అద్దంకి లేవి ప్రసాద్, మలాది శ్రీనివాసరావు, ఊటుకూరు రామకోటేశ్వరావు, చుండూరి మురళీ సుధాకరరావు, చప్పిడి వీరయ్య, జాగర్లమూడి శివకుమారి, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి పాల్గొన్నారు.


బాధితుడిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి నక్కా ఆనంద్‌బాబు

బాధితుడికి పరామర్శ

భట్టిప్రోలు(అమతలూరు) : గత నెల 28న రాజమహేంద్ర వరంలో టిడిపి ఆధ్వర్యంలో మహానాడు నిర్వహించారు. అదే సమయంలో ఈదురుగాలులతో కూడిన వర్షం పడింది. దీంతో లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఇనుపరాడ్లు విరిగి పడిపోవడంతో అమతలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన కర్లపూడి మోషే అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడు గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందాడు. ప్రస్తుతం ఇట్టి వద్ద విశ్రాంతి తీస ుకుంటున్నాడు. అందులో భాగంగా మాజీమంత్రి నక్కా ఆనందబాబు బుధవారం మోషేను పరామర్శించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. మోషేను పరామర్శించిన వారిలో అమతలూరు మండలం, ఇంటూరు టిడిపి నాయకులు,కార్యకర్తల పాల్గొన్నారు.


చంద్రబాబు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మహిళలు

చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

అద్దంకి : రామమండ్రిలో నిర్వహించిన టిడిపి మహానాడులో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ మేనిఫెస్టో విడుదల చేశారు. టిడిపి మేనిఫెస్టోను హర్షిస్తూ స్థానిక టిడిపి కార్యాలయంలో చంద్రబాబు చిత్రపటానికి బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ మహిళ కార్యకర్త దూళిపాళ్ల వెంకటరత్నం, టిడిపి పట్టణ తెలుగు మహిళా అధ్యక్షురాలు పిన్నింటి శ్రీదేవి, మున్సిపల్ కౌన్సిలర్ కంప రజని, మాగులూరి తిరుపతమ్మ, రాయిని అనురాధ, నాగినేని రామకష్ణ, మన్నం త్రిమూర్తులు, మాగులూరి గోపికష్ణ, రామాంజనేయులు, శివ తదితరులు పాల్గొన్నారు.

'పాలవెల్లువ'ను విస్తరింపజేయాలి

ఏపీ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య ఎండీ అహ్మద్ బాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు డెయిరీ స్థలంలో యుహెచ్‌టి ప్లాంట్, బాలామృతం ప్లాంట్ నిర్మాణానికి స్థలం పరిశీలించాలని ఆంధ్రప్రదేశ్ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ ఎ.అహ్మద్ బాబు అధికారులను ఆదేశించారు. జగనన్న పాల వెల్లువ ప్రారంభం కాని గ్రామాలలో ప్రారంభించాలని, పథకాన్ని ఇతర మండలాలకు విస్తరింపచేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, డెయిరీ అధికారులతో కలిసి ఆయన బుధవారం ఒంగోలు డెయిరీని సందర్శించారు. ఒంగోలు డెయిరీ పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సబర్‌కాంత యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ సహకార సొసైటీ చట్టం 1964లో రిజిస్ట్రేషన్ చేసిన 97 మహిళా డెయిరీ సహకార సంఘాలలో పాలు పోస్తున్న మహిళా పాడి రైతులను మాత్రమే ప్రమోటర్లుగా కొనసాగించాలని ఆదేశించారు. పాడి రైతుల ప్రమాద బీమా లక్ష రూపాయలు అమలు చేయటానికి పరిశీలించాలని కలెక్టర్‌ను కోరారు. ఇందుకోసం రైతులు రూ.12లు ప్రీమియం చెల్లించేలా చూడాలన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా పాడి రైతులను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జగనన్న పాల వెల్లువ అమలవుతున్న గ్రామాలలో నెలకు రెండు రోజులు గ్రీవెన్స్ డేలు నిర్వహించాలని డిఆర్‌డిఎ పీడీ బి.బాబురావును ఆదేశించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కె.శ్రీనివాసులు, సబర్‌కాంత యూనియన్ మేనేజింగ్ డైరెక్టర్ సుభాష్, అమూల్ ప్రతినిధి రవికుమార్, జగనన్న పాల వెల్లు నోడల్ ఆఫీసర్ పి.రాజశేఖర్, జిల్లా సమన్వయ అధికారి పి.రాజమోహన్, పశు సంవర్ధక శాఖ అధికారి బేబీరాణి పాల్గొన్నారు.

విలువలతో కూడిన విద్యే 'జార్జి'లక్ష్యం

మంత్రి ఆదిమూలపు సురేష్


నివాళులర్పిస్తున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-మార్కాపురం

జిల్లాలో మొదటి ఇంజనీరింగ్ కళాశాలను స్థాపించిన స్వర్గీయ డాక్టర్ ఆదిమూలపు శామ్యూల్ జార్జి వెనుబడిన వర్గాల అభ్యున్నతి కోసం విశేష కృషి చేశారని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొనియాడారు. మార్కాపురం సమీపంలోని దరిమడుగు వద్దగల డాక్టర్ శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని జార్జి ఘాట్ వద్ద డాక్టర్ శామ్యూల్ జార్జి 91వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ సురేష్‌తో పాటు జార్జి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ ఆదిమూలపు విశాల్, జార్జి కుటుంబీకులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి డాక్టర్ సురే ష్ మాట్లాడారు. విలువలతో కూడిన విద్యను అందించడమే జార్జికి ఘనమైన నివాళి అన్నా రు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, డైరెక్టర్ విశాల్, ప్రిన్సిపల్ డాక్టర్ రాజబాబు మాట్లాడారు.


వినూత్నను అభినందిస్తున్న జర్నలిస్టులు

వినూత్నకు జర్నలిస్టుల అభినందనలు

ప్రజాశక్తి -ఒంగోలు కలెక్టరేట్

జాతీయ స్థాయిలో సివిల్ సర్వీస్‌కు ఎంపిక అయిన ఒంగోలుకు చెందిన యువతి బొల్లిపల్లి వినూత్నను నగరంలోని పలువురు జర్నలిస్టులు అభినందించారు. బుధవారం ఉదయం హౌసింగ్ బోర్డు కాలనీలోని వినూత్న గృహంలో జర్నలిస్టులు కలిసి ఘనంగా సత్కరించి మొక్కను బహూకరించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు డాక్టర్ నూకతోటి రవికుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకులు, జర్నలిస్టు నూకతోటి శరత్‌బాబు, ఏఎస్ రాజు, ఎల్.రాజు, గద్దల శివాజీ, పూజల శ్రీనివాస్, పైనం సురేంద్రబాబు, కసుకుర్తి కిరణ్, వీడియో, పొటో జర్నలిస్టులు సురేంద్ర, రాజేష్, ఉబ్బా అశోక్ పాల్గొన్నారు.

ప్రజాప్రభుత్వానికి మద్దతివ్వాలి

మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ప్రజా ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని, గ్రామ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థతో అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరువ అవుతున్నాయని రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా యర్రగొండపాలెం మండలంలోని గంగపాలెం గ్రామంలో రెండో రోజైన బుధవారం పర్యటించిన మంత్రి సురేష్‌కు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరును ప్రజల్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, జడ్పిటిసి చేదూరి విజయ భాస్కర్, జడ్పి కోఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్‌బాషా, సర్పంచ్ రామావత్ అరుణా బాయి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్ రెడ్డి, వైసిపి సోషల్ మీడియా యర్రగొండపాలెం నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా, డిఎల్‌డివో బివిఎన్ సాయికుమార్, వాలంటీర్లు పాల్గొన్నారు.


బస్సును ప్రారంభిస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బాలినేని

మెడికల్ కాలేజీలో

మౌలిక వసతుల కల్పనకు కృషి

- ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు వైద్య కళాశాలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్దంగా ఉన్నామని, త్వరలోనే విద్యార్థులు, సిబ్బందితో సమావేశమవుతామని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యుల బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఒంగోలు వైద్య కళాశాలకు రూ.30 లక్షల ఎంపి లాడ్స్ నిధులతో ఇచ్చిన బస్సును వీరు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కోరటంతో నిధులు వెచ్చించి బస్సును ఇవ్వటం నేడు ప్రారంభించటం సంతోషంగా ఉందన్నారు. బ్లడ్ బ్యాంక్‌కు రిఫ్రిజిరేటర్ అందించేందుకు ఎంపి మాగుంట అంగీకరించారు. ఒంగోలు ఎమ్మెల్యే జిజిహెచ్ అభివద్ధి కమిటీ చైర్మన్ బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైద్య కళాశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి సహకారంతో వైద్య కళాశాల ఏర్పాటు చేశారన్నారు. త్వరలో ఒంగోలు ఎంపితో కలిసి విద్యార్థులతో సమావేశమై వారి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వైద్య కళాశాల సిబ్బంది, జి జి హెచ్ సిబ్బంది సిబ్బంది ఎంపి ఎమ్మెల్యే లకు కతజ్ఞతలు తెలిపారు. వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాల్మన్ రాజు మాట్లాడుతూ ఎంపి ల్యాడ్స్‌లో విద్యార్థులకు అవసరమైన బస్సు ఏర్పాటు చేసిన ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, సహకరించిన కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డిలకు కతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి బస్సు నడిపి వైద్య విద్యార్థులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.భగవాన్ నాయక్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్, డాక్టర్ జీవన్, డాక్టర్ తిరుమల రావు, ఆర్ఎంఒ డాక్టర్ చైతన్య వర్మ, వార్డెన్లు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ సుధారాణి పాల్గొన్నారు.

పోలీస్ క్యాంటీన్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సరైన క్యాంటీన్ లేకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చే పోలీస్ సిబ్బంది, డిపిఒ విధులు నిర్వహించే సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో అందుబాటు ధరల్లో మంచి అల్పాహారాలు అందించేందుకు క్యాంటీన్ భవన నిర్మాణానికి జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి పి.మహేష్ ,ఎఆర్ డిఎస్‌పి ప్రేమ్ కుమార్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్, డిసిఅర్‌బి ఇన్‌స్పెక్టర్ పి.బాలమురళీకష్ణ, వెల్ఫేర్ ఆర్ఐ బి.శ్రీకాంత్ నాయక్, అడ్మిన్ ఆర్ఐ ఎల్.మన్మథరావు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలపై కొరడా ఝుళిపించాలి

- పారిశుద్ధ్యం మరింత మెరుగుపర్చాలి
- కుక్కలు, పందులు, ఆవులపై తరలింపుపై చర్యలు శూన్యం
- కౌన్సిల్ సమావేశంలో ధ్వజమెత్తిన కౌన్సిలర్లు


మాట్లాడుతున్న చైర్మన్ చిర్లంచెర్ల

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఆరు అంతస్తులు కూడా నిర్మిస్తున్నారని, అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు కొరడా ఝుళిపించాల్సిందేనని అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష కౌన్సిలర్లు ప్రస్తావించారు. బుధవారం స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ కౌన్సిల్ హాలులో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశానికి మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా చిరు వ్యాపారుల దగ్గర నుంచీ... బడా వ్యక్తుల వరకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని టిడిపికి చెందిన 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య ఆరోపించారు. చిరు వ్యాపారులు రహదారులను ఆక్రమించడమే కాకుండా... పై కప్పు రేకులను రోడ్డు మీదకు వేయడంతో రాకపోకల సమయంలో ప్రమాదంగా మారినట్లు చెప్పారు. దీనిపై పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మార్కాపురం మున్సిపాలిటీ స్థాయిలో ఆరు అంతస్తుల భవనాలకు అనుమతి లేకపోయినా నిర్మాణం జరిగినట్లు చెప్పారు. ఆ భవనాలకు కుళాయి కనెక్షన్‌ల కోసం కొత్తగా నిర్మించిన సిమెంటు రహదారులను సైతం అనుమతి లేకుండా పగులగొట్టారన్నారు. అలాంటి వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కుక్కలు, పందులు, ఆవుల తరలింపు అవసరమన్నారు. 33వ వార్డు కౌన్సిలర్ నాలి కొండయ్య ఓ దశలో అసహనానికి గురయ్యారు. తన వార్డులో పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు. రహదారులు పగులగొట్టి వదిలేసినట్లు చెప్పారు. చిన్న పని కూడా కాని పక్షంలో కౌన్సిలర్‌గా రాజీనామా చేయడం మేలన్నారు. టిడిపికి చెందిన 35వ వార్డు కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకోవడం కాదని... తమ వార్డులో మురుగు కాలువలో మురికిని తోడేందుకు పారలు కూడా ఇవ్వలేదని ఎద్దేవ చేశారు. ఈ విషయంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల కలుగజేసుకున్నారు. అభివృద్ధికి... పారలకు సంబంధం లేదన్నారు. చెరువు కట్ట రోడ్డు గోతుల మయం అయ్యిందని, దాన్ని బాగు చేసుకోలేకపోయారని 35వ వార్డు కౌన్సిలర్ వెంకటనారాయణరెడ్డి ఆరోపించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి గత ఏప్రిల్ 12న మార్కాపురం రాగా... ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుండగా మున్సిపాలిటీ నుంచి తాగునీటి కోసం రూ. 7.10లక్షలు ఖర్చు చేయడం సరికాదన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాట్లాడుతూ తమ వార్డులో శానిటేషన్ బాగోలేదన్నారు. కౌన్సిల్ సమావేశంలో రెండవ వైస్ చైర్మన్ సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, పఠాన్ అమీరుల్లాఖాన్, సయ్యద్ ఆబిదా ఖాశిం, పలువురు కౌన్సిలర్లతో పాటు ఇన్‌చార్జి కమిషనర్ షేక్ సుభానీ, మేనేజర్ సిహెచ్ శ్రీనివాసన్, ఏఇ పి.ఆదినారాయణ, టిపిఎస్ శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్, రెవెన్యూ అధికారి బి.రంగారావు తదితరులు పాల్గొన్నారు.